ఎల్‌పీజీ సర్వేలో వివరాలు సేకరించాలి

కామారెడ్డి, ఫిబ్రవరి 8 : జిల్లాలో ప్రజాపాలన సందర్భంగా ప్రజలు సమర్పించిన దరఖాస్తుల్లో గ్యాస్ కనెక్షన్‌కు సంబంధించి అసంపూర్తిగా ఉన్న వివరాలను వెంటనే సేకరించి నిర్ధారిత యాప్ లో పొందుపర్చాలని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ సర్వే బృందాలను ఆదేశించారు. జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవో లు, ఎంపీవోలు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో గురువారం ఏర్పాటు చేసిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. తప్పిదాలను సరిచేసేందుకు ఏర్పా టు చేసిన గ్రామ, మున్సిపాలిటీ వార్డు స్థాయి బృందాలు తమకు కేటాయించిన ప్రాంతాల్లో పర్యటించి వివరాలను సేకరించాలన్నా రు. ప్రత్యేక యాప్‌లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. సర్వే బృందాలు ఈ నెల 10 లోగా తప్పిదాలు నమోదు చేసిన దరఖాస్తుదారులను సంప్రదించి సమగ్ర వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేసేలా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

కామారెడ్డి, ఫిబ్రవరి 8 : పట్టణంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సీనియర్ ఖోఖో క్రీడాకారుల ఎంపిక ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ స్టేడియంలో రాష్ట్ర స్థాయిలో పాల్గొనేందుకు గురువారం ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 11వ తేదీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే 56వ సీనియర్ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటారు. అనంతరం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఈవో రాజు, ఏసీజీ నీలం లింగం, గెజిటెడ్ హెడ్మాస్టర్ గంగాకిషన్, ఖోఖో అసోసియేషన్ చైర్మన్ అనిల్, అధ్యక్షుడు భూమారెడ్డి, కార్యదర్శి మహ్మద్ అతిఖుల్ల, ట్రెజరర్ మధుసూదన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేశ్వరావు, వ్యాయామ ఉపాధ్యాయులు అస్మా, సంజీవులు, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

పర్సును అందజేసిన విద్యార్థి

పర్సును అందజేస్తున్న సీఐ చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి, ఫిబ్రవరి 8 : పట్టణంలోని ఆర్‌కే డిగ్రీ కళాశాల ఫైనల్ ఇయర్ చదువుతున్న సంపత్ అతడి స్నేహితులైన ప్రవీణ్, వినయ్ ముగ్గురు కలిసి కాలేజీ నుంచి జీవదాన్ హాస్పిటల్ వైపు వెళ్తుండగా వారికి ఒక పర్సు దొరికింది. వెంటనే డయల్ 100కు ఫోన్ చేశారు. పోలీసులు విచారణ చేయగా ఇలాపూర్‌కు చెందిన కార్తిక్ వ్యక్తి పర్సు పోగొట్టుకున్నట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. పర్స్‌లో రూ.23 వేలు ఉన్నాయన్నారు. అతడిని పోలీసు స్టేషన్‌కు పిలిపించి సంపత్ చేతుల మీదుగా డబ్బులను ఇప్పించినట్లు తెలిపారు. దొరికిన పర్సును నిజాయితీగా అప్పగించిన సంపత్, ప్రవీణ్, వినయ్‌ను సన్మానించినట్లు సీఐ తెలిపారు.

భక్తుల కొంగు బంగారం
అల్లమా ప్రభు జాతర

నేటి నుంచి ప్రారంభం

నస్రుల్లాబాద్, ఫిబ్రవరి 8 : కోరిన కోర్కెలు నెరవేర్చేవాడు, భక్తుల కొంగు బంగారం అల్లమా ప్రభు అని ఇక్కడ భక్తుల నమ్మకం. ధర్మం నశించి పాపం పెరిగినప్పుడు ధర్మ జాగృతికి మహా పురుషులు ఈ జగత్తున ఉద్భవిస్తారని, అల్లమా ప్రభు కూడా మానవాలికి మార్గ దర్శనం చేసేందుకు శివ పరమాత్ముని రూపంతో భువిపై జన్మించాడని పెద్దల భావన. కర్ణాటక రాష్ట్రంలోని శివమొగ్గ జిల్లా శికారి పురి తాలూకాలోని బల్లిగావి అల్లమా ప్రభు జన్మ స్థలం. తన గురువు ద్వారా పొందిన ఆత్మ లింగాన్ని తీసుకొని దేశ సంచారం చేస్తూ కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం బొమ్మన్‌దేవ్ పల్లి గ్రామంలోని కొండపై లింగాన్ని మాఘ మాసంలోని అమవాస్య రోజు ప్రతిష్టించారు. అప్పటి నుంచి ఈ కొండ అల్లమా ప్రభు కొండగా పేరు గాంచింది. నేటి నుంచి అగ్ని గుండం, అన్నదానం, శనివారం రథోత్సవం, నిండు జాతర, 11న కుస్తీ పోటీలు నిర్వ హించనున్నారు.

దళిత వర్గానికి చెందిన వారే పూజారులు

పూర్వం దళితులు ఆలయంలోనికి వస్తే అడ్డుకునే వారు. కానీ.. ఈ ఆలయంలో మాత్రం కొండపై శివాలయం ఏర్పడిన నాటినుంచి దళిత వర్గానికి చెందిన వారే పూజారిగా కొనసాగడం విశేషం. ప్రస్తుతం అనిత, రామవ్వ అనే మహిళలు పూజారులుగా కొనసాగుతున్నారు.

ఆలయం వద్ద భక్తుల సందడి (ఫైల్)

ఎప్పటికీ ఎండిపోని కుంట (ఫైల్)

గుట్ట కింద వెలిసిన జాతర (ఫైల్)

ఎప్పటికీ ఎండని కుంట

అల్లమా ప్రభు మహిమతో అన్ని కాలాల్లో కూడా కొండపైకి వెళ్లే దారిలో ఉన్న కుంటలో నీరు ఎండిపోకుండా ఉంటుంది. ఈ నీటిని తీసుకుని కొండపై ఉన్న ఆత్మ లింగాన్ని పూజిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. అల్లముని శిష్యులైన బసవన్న సిద్ధప్పలు దీనిపై ప్రచారం చేశారు. ఈ నీరు లభించే ఈ ప్రాంతాన్ని సిద్ధన్న పేరు మీదుగా అక్కడే బసవన్నను కూడా ఇప్పటికీ భక్తులు పూజిస్తారు.

టైం మేనేజ్‌మెంట్‌పై విద్యార్థులకు అవగాహన

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 8 : ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని కొయ్యగుట్ట బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు టైం మేనేజ్‌మెంట్‌పై గురువారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పరీక్షల సమయంలో సమయాన్ని ఎలా సెట్ చేసుకోవాలనే అంశంపై ప్రముఖ వక్త గాలి నరేందర్ విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ మం జులు, అధ్యాపకులు శివ, పార్వతి, సిద్ధిరాములు, ఏఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ముస్తాబైన ఆలయం

ముస్తాబైన వీరహనుమాన్ ఆలయం

మాచారెడ్డి, ఫిబ్రవరి 8 : మండలంలోని గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్ గ్రామంలో ఉన్న వీర హనుమాన్ ఆలయాన్ని మాఘ మావాస్య జాతరకు సిద్ధం చేసినట్లు ఆలయ ఈవో ప్రభురాం చంద్రం తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, భక్తులకు అసౌకర్యం కలుగకుండా జాతరకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఉద్యోగాలు సృష్టించేస్థాయికి ఎదగాలి

మాట్లాడుతున్న కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ బట్టు సత్యనారాయణ

భిక్కనూరు, ఫిబ్రవరి 8: విద్యార్థులు ఉద్యోగాలు సృష్టించేస్థాయికి ఎదగాలని కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ బట్టు సత్యనారాయణ అన్నారు. వర్సిటీలు విద్యతో పాటు సమాజంలోని సమస్యలకు పరిష్కారాల ను చూపగలగాలని పేర్కొన్నారు. మండలంలోని టీయూ దక్షిణ ప్రాంగణంలో గురువారం 'ఉన్నత విద్య–ఉపాధి అవకాశాలు' అనే అంశంపై నిర్వహించిన సదస్సుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. క్యాంపస్ నుంచి బయటికి వెళ్లాక ఎలా బతకాలో ఇక్కడే నేర్చుకోవాలన్నా రు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని సూచించారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా ప్రైవేటు రంగంలో కూడా ఉద్యోగాలు పొందడానికి కృషి చేయాలన్నారు. కరోనా కాలంలో ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన ఘనత భారతీయ శాస్త్రవేత్తలదే అని తెలిపారు. కార్యక్రమంలో టీయూ రిజిస్ట్రార్ యాదగిరి, ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, కామర్స్ డీన్ రాంబాబు, చంద్ర శేఖర్, లలిత, హరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

అయోధ్య రామాలయ ప్రసాదం పంపిణీ

బీర్కూర్ రామాలయంలో అయోధ్య రామాలయ ప్రసాదం పంపిణీ చేస్తున్న భక్తులు

నస్రుల్లాబాద్, ఫిబ్రవరి 8 : బీర్కూర్ మండలానికి వచ్చిన అయోధ్య శ్రీరామాలయ ప్రసాదాన్ని మండలంలోని తిమ్మాపూర్, రైతునగర్, కిష్టాపూర్, బైరాపూర్ తదితర గ్రామాలకు గురువారం నాయకులు, గ్రామస్తులు పంపిణీ చేశారు. ఇంటింటికీ ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఎంపీపీ రఘు, గ్రామస్తులు విఠల్, సాయిలు, ప్రవీణ్, మహేశ్, బాబు లాల్, వీరయ్య, క్యాకప్ప, శివరాజు పాల్గొన్నారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడిగా లింగం

కామారెడ్డి, ఫిబ్రవరి 8 : చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడిగా కంచర్ల లింగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ కామారెడ్డి ఎన్నికల కమిటీ నిర్ణయించిన ప్రకారం గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఐదు నామినేషన్లు స్వీకరించారు. అధ్యక్ష స్థానం కోసం ఒక్క నామినేషన్, కార్యదర్శి స్థానానికి రెండు నామినేషన్లు, కోశాధికారి స్థానానికి రెండు నామినేషన్లు వచ్చాయి. అధ్యక్ష పదవికి ఒక్క నామినేషన్ రావడంతో కంచర్ల లింగాన్ని అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రేపు నవోదయ ప్రవేశ పరీక్ష

కామారెడ్డి, ఫిబ్రవరి 8 : జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి 9, 11వ తరగతిలో ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్షను శనివారం నిర్వహించనున్నట్లు డీఈవో రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు బాల్ పాయింట్ పెన్, హాల్‌టికెట్లను తీసుకొని గంట ముందుగానే సెంటర్‌కు చేరుకోవాలని సూచించారు.

ప్రారంభమైన ఉపాధి హామీ పనులు

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 8 : బాన్సువాడ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభమయ్యాయి. మండలంలోని బోర్లం, బోర్లం క్యాంపు తండా గ్రామాల్లో ఉపాధిహామీ పనులు, అటవీ శివారు ప్రాంతంలో కందకాల తవ్వకం పనులు కొనసాగుతున్నాయని ఏపీవో మల్లేశ్ తెలిపారు.

బోర్లం క్యాంపు గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

రామారెడ్డిలో క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

పేర్లు నమోదు చేయించుకుంటున్న మహిళలు

రామారెడ్డి, ఫిబ్రవరి 8: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఎంఎన్‌జే దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ లక్ష్మణ్‌సింగ్, డాక్టర్ జయలత ప్రారంభించారు. ఈ సందర్భంగా నోరు, రొమ్ము, గర్భాశయానికి సంబంధించి 110 మంది మహిళలను అంకాలజిస్ట్ సౌమ్య, డాక్టర్ హరిశంకర్ పరీక్షించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఎంఎన్‌జే దవాఖానలో ఉచితంగా ఆపరేషన్లు, చికిత్స చేస్తామని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా పాలియెటలివ్ మెడికల్ ఆఫీసర్ ఘన్‌శ్యామ్ మాట్లాడుతూ.. ముందుగానే పరీక్షలు చేయించుకోవడం మంచిదని అన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వోలు శోభ, శిరీష, రామారెడ్డి, అన్నారం మెడికల్ ఆఫీసర్లు సురేశ్, మానస, క్యాంప్ నిర్వాహకుడు ప్రసాద్ పాల్గొన్నారు.

కొమలంచలో జ్వరపీడితులకు పరీక్షలు

మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

నిజాంసాగర్, ఫిబ్రవరి 8: మహ్మద్‌నగర్ మండలంలోని కొమలంచ గ్రామంలో రోజు రోజుకూ విష జ్వరాల ప్రభావం పెరుగుతున్నది. వారం రోజుల నుంచి గ్రామంలోని బండగల్లి, కుర్మగల్లిలో ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న వైద్యాధికారులు గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు వంద మంది జ్వరంతో బాధపడగా.. వారిలో 50 మంది కోలుకున్నారు. గురువారం ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో డాక్టర్ రాధాకిషన్ రోగులను పరీక్షించారు. ప్రజలు సాధారణ జ్వరంతోనే బాధపడుతున్నట్లు రక్త పరీక్షల ద్వారా నిర్ధారణ అయ్యిందని తెలిపారు. రెండు రోజుల నుంచి ప్లేట్‌లేట్ల సంఖ్య తగ్గుతున్నదని, ఇద్దరిని బాన్సువాడ ఏరియా దవాఖానకు, ఒకరిని నిజామాబాద్‌కు తరలించామని చెప్పారు. శిబిరంలో ఆయనతోపాటు డాక్టర్లు సాలోమి, తానాజీ, వైద్య సిబ్బంది స్వప్న, ఆశ కార్యకర్తలు సేవలను అందిస్తున్నారు.

దాబా హోటళ్లలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

పెద్దకొడప్‌గల్, ఫిబ్రవరి 8: దాబా హోటళ్లలో మద్యం విక్రయించినా, ఎవరైనా తాగినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సైకోనా రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు పలు దాబా హోటళ్ల నిర్వాహకులకు ఆయన గురువారం నోటీసులు అందజేశారు. దాబా హోటళ్లలో మద్యం, మత్తు పదార్థాలు అమ్మినట్లు తెలిస్తే చర్యలు తప్పవన్నారు. నిర్వాహకులు హోటళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దాబా హోటళ్ల నిర్వాహకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైలు

సదాశివనగర్, ఫిబ్రవరి 8: మండలానికి చెందిన మాచర్ల రాజు మద్యం తాగి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబట్టాడు. దీంతో అతడిని కోర్టులో హాజరుపర్చగా.. రెండవ తరగతి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ప్రతాప్ రెండు రోజుల జైలు శిక్షతోపాటు రూ.రెండు వందల జరిమానా విధించారని ఎస్సై రాజు తెలిపారు.

బుర్గుల్‌లో ఇంటింటి సర్వే

నిజాంసాగర్, ఫిబ్రవరి 8: ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా బుర్గుల్ గ్రామంలో గురువారం ఇంటింటి సర్వే నిర్వహించారు. పంచాయతీ ప్రత్యేకాధికారి అబ్బాగౌడ్, కార్యదర్శి సుధారాణి ఇంటింటికీ తిరుగుతూ ఇంటి యజమాని పేరు, రేషన్ కార్డు, ఆధార్, ఎల్పీజీ నంబర్లను సేకరించారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

సరోజ

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 8: రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మండలంలోని గండిమాసానిపేట్ జడ్పీ హెచ్ఎస్ విద్యార్థిని సరోజ ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు అతీఖుల్లా గురువారం తెలిపారు. ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన సరోజను నిర్వాహకులు రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారన్నారు. దీంతో ఆమెను హెచ్ఎం రాజులు, ఉపాధ్యాయులు అభినందించారు.

హాస్టల్ భవన నిర్మాణం చేపట్టాలని వినతి

మద్నూర్, ఫిబ్రవరి 8: మండలకేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహం బిల్డింగ్ శిథిలావస్థకు చేరడంతో ఎనిమిది నెలల క్రితం కూల్చివేశారు. అక్కడ షెడ్డు నిర్మిస్తామని చెప్పిన అధికారులు ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. దీంతో విద్యార్థులను మరో ప్రదేశానికి మార్చారు. అక్కడ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హాస్టల్ మెట్రిన్ గంగాసుధ అన్నారు. గురువాం హాస్టల్‌కు వచ్చిన ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్‌కు విషయాన్ని తెలిపారు. నిర్మాణం చేపట్టేలా విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. వారితోపాటు పంచాయతీ కార్యదర్శి సందీప్‌కుమార్ ఉన్నారు.

తాగునీటి పైప్‌లైన్ లీకేజీని అరికట్టాలని..

నిజాంసాగర్, ఫిబ్రవరి 8: తున్కిపల్లి పంచాయతీ పరిధిలోని తున్కిపల్లి తండాలో తాగునీటి పైపులైన్ కొన్ని రోజులుగా లీకవుతున్నది. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఎదుట, సీసీ రహదారిపై నీరు లీకై విద్యార్థులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశుద్ధ్య వారోత్సవాల్లో పైప్‌లైన్ లీకేజీని అరికట్టాని గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 8: ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ పప్పు వెంకటేశానికి బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. వెంకటేశం భార్యతో కలిసి కారులో నిజామాబాద్ వెళ్తుండగా.. ఇందల్వాయి వద్ద జరిగిన ప్రమాదంలో ఇద్దరికీ గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వారిని నిజామాబాద్ తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం గురువారం హైదరాబాద్‌కు తరలించారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/s Shriram Finance Ltd,** Branch: Bhanswada had agreed to accord Loan to **Suryavamshi Sanjay Kumar** S/o Suryavamshi Manohar, Age 41 Yrs, Occ:Business, R/o H.No.13-139/1, S.C Colony, Madnoor (V&M), Kamareddy (Dist) by mortgage of the schedule referred property of **Suryavamshi Kamalabai W/o Suryavamshi Manohar.** The above prospective Loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

All that the RCC Roofed house bearing G.P No.15-156/54 Constructed on Plot No.56, comprised under Sy No.49/1 admeasuring East to West 33 fts, North to South 33 fts (33X33'= 1089 Sq.Fts) equal to 121 Sq.Yds or say 101.17 Sq.Mtrs out of which RCC Roofed Plinth area 884.50 Sq.Fts, situated at Madnoor Village and Madnoor Mandal, Kamareddy (Dist) within the limits of Gram Panchayat Madnoor, under the jurisdiction of Regn. Sub Dist Bichkunda and Dist.Regn. Nizamabad (Subject matter of Regd Sale Deed Doct No.92/2004 Dtd.23.01.2004 SRO Bichkunda)

Bounded as : East : Plot No.57 ,West: Plot No.55 , North: 14 fts wide road ,South Plot No.62

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

భిక్కనూర్ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర బృందం

వివరాలను నమోదు చేసుకుంటున్న బృందం సభ్యులు

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 8: ప్రధాన్ మంత్రి పోషణ్ అభియాన్‌లో భాగంగా మండలంలోని భిక్కనూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర బృందం గురువారం సందర్శించింది. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని వారు పరిశీలించి పలు సూచనలు చేశారు. పరిశుభ్రత, పౌష్టికాహారం నుంచి వివరించారు. బృందం సభ్యులు ఎస్ఈఎస్ఎస్ కో–ఆర్డినేటర్ మోహన్‌రావు, సుమలతతోపాటు ఎంఈవో వెంకటేశం, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆలయంలో పూజా సామగ్రి దుకాణాలకు వేలం వేయొద్దని ఆత్మహత్యాయత్నం

మద్నూర్, ఫిబ్రవరి 8: మండలంలోని సలాబత్‌పూర్ ఆంజనేయస్వామి ఆలయంలో పూజా సామగ్రి దుకాణాల కోసం వేలం వేయొద్దని మాజీ ఎంపీటీసీ పండరీగౌడ్ గురువారం ఆత్మహత్యాయత్నం చేశాడు. వివరాలు ఇలా ఉన్నాయి. దుకాణాలను గురువారం వేలం వేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయగా.. మాజీ ఎంపీటీసీ పండరీగౌడ్ అక్కడికి వచ్చి వేలం వేయొద్దని అన్నాడు. ఏండ్లుగా తాము ఇక్కడ వ్యాపారాలు చేసుకుంటున్నామని అధికారులకు తెలిపాడు. వేలం వేస్తున్న విషయం అందరికీ తెలిపామని అధికారులు అన్నారు. దీంతో పండరీగౌడ్ తనపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేశాడు. ఆలయ సిబ్బంది అతడిని అడ్డుకున్నారు. వారం రోజులపాటు వేలం వాయిదా వేస్తున్నామని ఆలయ అధికారులు తెలిపారు.

పండరీగౌడ్‌ను అడ్డుకుంటున్న ఆలయ సిబ్బంది

ఎల్లారెడ్డిలో జాకీర్‌హుస్సేన్ జయంతి

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 8: ఎల్లారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి జాకీర్‌హుస్సేన్ జయంతిని కాంగ్రెస్ నాయకులు గురువారం నిర్వహించారు. దేశానికి ఆయన చేసిన సేవలను జ్ఞాపకం చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ షేక్ గయాజుద్దీన్, శంకరయ్య, అజహర్ ఖాద్రి, సురేందర్, ప్రకాశ్, సకావత్ అలీ, గఫార్‌పాషా, ఇంతియాజ్, లక్ష్మీనారాయణ, వెంకన్న, వసీం తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రభు లింగేశ్వర స్వామి జాతర

సదాశివనగర్, ఫిబ్రవరి 8: మండలంలోని దగ్గి ప్రభు లింగేశ్వర స్వామి జాతరను శుక్రవారం నిర్వహించనున్నారు. మాఘ అమావాస్య సందర్భంగా నిర్వహించే ఈ జాతరకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు హాజరవుతారని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాలయ్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బొంబోతుల లింగారెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సంపత్‌గౌడ్ గురువారం తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

బిచ్కుంద, ఫిబ్రవరి 8: మండలంలోని మంజీరా పరీవాహక ప్రాంతం నుంచి అనుమతి లేకుండా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తహసీల్దార్ సురేశ్ గురువారం తెలిపారు. నమస్తే తెలంగాణ దిన పత్రికలో 'మంజీరాలో ఇసుక దందా' అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు స్పందించి అధికారులు దాడులు నిర్వహించారు. మూడు ట్రాక్టర్లను పట్టుకొని రూ.రెండు వేల చొప్పున జరిమానా విధించినట్లు తహసీల్దార్ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

సదాశివనగర్‌లో బోరు డ్రిల్లింగ్

సదాశివనగర్, ఫిబ్రవరి 8: మండల కేంద్రంలోని 8వ వార్డు గంగపుత్ర గల్లీలో బోరు డ్రిల్లింగ్ పనులను వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో వైస్ ఎంపీపీ నిధులతో బోరు డ్రిల్లింగ్ చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్‌చారి, గంగపుత్ర సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ పాలకవర్గానికి సన్మానం

నిజాంసాగర్, ఫిబ్రవరి 8: మండలంలోని వొడ్డేపల్లిలో పంచాయతీ పాలకవర్గాన్ని గ్రామస్తులు గురువారం సన్మానించారు. తాజా మాజీ సర్పంచ్ సంధ్యారాణితోపాటు ఆమె భర్త పండరి, ఉపసర్పంచ్ అంజయ్య, ఎంపీటీసీ బాలామణి, వార్డు సభ్యులకు శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహించారు.

చిన్నారుల ప్రగతి నివేదికను నమోదుచేయాలి

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 8: చిన్నారుల ప్రగతి నివేదిక అంచనాలను ఈసీసీఈ సంసిద్ధ యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఎల్లారెడ్డి ఐసీడీఎస్ సీడీపీవో సరిత సూచించారు. ఎల్లారెడ్డి ఐడీసీఎస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన ప్రాజెక్ట్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈసీసీఈ సంసిద్ధ యాప్ గురించి అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను సిలబస్ ప్రకారం నిర్వహించాలన్నారు. ఈసీసీఈ యాప్‌లోని డిజిటల్ లైబ్రరీని ఆధారంగా చేసుకొని చిన్నారులకు బోధించాలన్నారు. చిన్నారుల బరువు, ఎత్తును ఎప్పటికప్పుడు చూడాలన్నారు. సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అంతా మా ఇష్టం..



పాలకులు హెచ్చరించినా.. ప్రజలు ఎంత చెప్పినా.. అధికారుల తీరులో మాత్రం మార్పు రావడం లేదు. సమయపాలన పాటించడం లేదు. అందుకు నిదర్శనం ఈ చిత్రం. గురువారం ఉదయం 11:30గంటలు దాటినా బిచ్కుంద లోని తహసీల్ కార్యాలయంలో ఇలా ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి.

- బిచ్కుంద, ఫిబ్రవరి 8

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★హ్యాపి నైట్స్ బార్ & రెస్టారెంట్, గిరిరాజ్ కాలేజి ఎదురుగా దుబ్బ బైపాస్ రోడ్ నిజామాబాద్‌లో పనిచేయుటకు అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్, కుక్, వేయిటర్, సెల్స్‌మ